# Foundation Day celebration of Department of Physiology.

ఈనాడు
epaper.eenadu.net

## కరోనాపై అప్రమత్తంగా ఉండాలి: ఎయిమ్స్ డైరెక్టర్

బీబీనగర్, న్యూస్‌టుడే: కరోనా మూడో దశపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా కోరారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో శరీరశాస్త్రం (ఫిజియాలజీ) మొదటి వార్షికోత్సవ వేడుకలను శనివారం ఆయన ప్రారంభించారు. వైద్య విద్యార్థులు ఆయా విభాగాలపై పట్టు సాధించాలని, చదువుతోపాటు ల్యాబ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పేపర్ ప్రజెంటేషన్ నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్ నారంగ్, వైద్యులు శ్యామల, లక్ష్మీ, నితిన్, అశోక్, కల్పన పాల్గొన్నారు.




బీబీనగర్ ఎయిమ్స్‌లో శరీరశాస్త్రం (ఫిజియాలజీ) వార్షికోత్సవాలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా

SPOT ADMISSIONS
B.Ed. 15,000/- per year
Without Entrance
HPT, TPT - 25,000/-
Next Month Exams
Con: 91105 17659

Date : 30/01/2022 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01

## ఎయిమ్స్‌లోని ఫిజియాలజీ విభాగం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

బీబీనగర్, జనవరి 28
ప్రభాతవార్త




బీబీనగర్ ఎయిమ్స్‌లో ఫిజియాలజీ మొదటి స్థాపన దినోత్సవం సందర్భంగా ఫిజియాలజి విభాగం, ఆల్ ఇండియా ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ హైద్రాబాద్, ఎథోస్ ఆఫ్ బిహేవియరల్ ఫిజియాలజీ అనువాదలో కొనసాగింపుపై ఆన్‌లైన్ సిఎంఇ-కమ్ వర్క్ షాపును శనివారం నిర్వహించారు. పరిశోధన, ప్రపంచ ప్రఖ్యాత అతిథి అధ్యాపకులు డా॥లక్ష్మి టిరావు, డా॥ప్రవీణ్ టికె, జెఎస్ఎస్ కళాశాల ఆఫ్ ఫార్మసీ ద్వారా జంతు ప్రయోగాలు, సాంకేతికతలపై ఇ-హ్యాండ్స్‌తో కలిసి జంతువుల ప్రవర్తనపై అకాడమిక్ ఫీస్ట్ యొక్క బొనాంజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, డా॥మాధురి, తరణికాంతి, కల్పన, ప్రఫుల్ కె, అనీష్ సింఘాల్, అర్చన టిగౌర్, మధుసూదన్, తదితరులున్నారు.

నల్గొండ వార్త
Sun, 30 January 2022
https://epaper.vaartha.com/c/65921668

నమస్తే తెలంగాణ

## బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆన్‌లైన్ సదస్సు

బీబీనగర్, జనవరి 29 : ఫిజియాలజీ విభాగం మొదటి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో 'ఎథోస్ ఆఫ్ బిహేవియరల్ – కాంటినమ్ ఇన్ ట్రాన్స్‌లేషనల్ రీసర్చ్' పై శనివారం ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌లో జంతు ప్రయోగాలు, సాంకేతికతపై ఇ–హ్యాండ్స్‌తో కలిసి జంతువుల ప్రవర్తనపై అకాడమిక్ ఫెస్ట్ నిర్వహించారు. వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా 300మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, డాక్టర్ లక్ష్మి, న్యూరోఫిజియాలజీ నిమ్‌హాన్స్ బెంగ్‌లూర్, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.




ఆన్‌లైన్ సదస్సులో పాల్గొన్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

Date : 30/01/2022 EditionName : Yadadri PageNo : Page 08

## ఎయిమ్స్‌లో ఫిజియాలజీ దినోత్సవం

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో శనివారం ఫిజియాలజీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎథోస్ ఆఫ్ బిహేవియరల్ ఫిజియాలజీ ఇన్ ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్ అనే అంశంపై ఆన్‌లైన్ కమ్ వర్క్‌షాప్ నిర్వహించారు. జంతువుల ప్రవర్తన, వాటిపై నిర్వహించే ఎక్స్‌పర్‌మెంటేషన్‌పై చర్చించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, డాక్టర్స్ ప్రవీణ్, రాహుల్, సంగీత పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న డైరెక్టర్ వికాస్ భాటియా

సాక్షి
Sun, 30 January 2022
https://epaper.sakshi.com/c/65920719

A workshop on ‘Ethos of Behavioural Physiology - Continuum in Translational Research’ was held at All Indian Institute of Medical Sciences (AIIMS), Bibinagar, to mark first foundation day of physiology department.

Guest faculty, Dr Laxmi T Rao from Neurophusiology department at NIMHANS, Bengaluru, conducted academic session on animal behaviour. Training on animal experimentation and techniques was provided by scientist Dr Praveen TK, JSS College of Pharmacy, Ooty.

AIIMS Bibinagar Executive Director Dr Vikas Bhatia, Dean-Academics Dr Rahul Narang and others have participated in the programme.




**Source link:** https://www.thehindu.com/news/national/telangana/workshop-held-at-aiims-bibinagar/article38355646.ece/amp/